౨.

# సత్యమే స్వర్గము

**సత్యమేక పదం ధర్మం దానమేక పదంయశః**
**స్వర్గమేక పదం సత్యం శీలమేకపదం సుఖం**

దేనికైనను యోగ్యత అత్యవసరము. యోగ్యతను పురస్కరించుకొనియే మానవునికి అన్నీ ప్రాప్తించును. సత్యము చేత స్వరగమును, దానము చేత కీర్తిని, సద్గుణముల చేత సర్వ సుఖములను పొందవచ్చును.

అనాది కాలము నుండి పర్వ దినములు భారతీయులకు ఉత్సాహ ప్రోత్సాహములు అందిస్తు వస్తున్నాయి. ప్రతి పర్వదినము సంఘ శ్రేయస్సు పురస్కరించుకొనియే ఏర్పడినది. భారతీయులకు యీ సంక్రాంతి పర్వదినము అత్యంత ప్రధానమైన పర్వదినము. ఇది సూర్యుని ప్రభావముచేత ఏర్పడినది. ఒక్కొక్క నెలలో సూర్యుడు ఒక్కొక్క రేఖపైన ప్రవేశిస్తూంటాడు. కానీ మకరములో ప్రవేశించిన సూర్యుని ప్రభావము చాలా ఉత్తమమైనదిగా ఉంటున్నాది. అందుకే సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే ఈ సంక్రాంతి పండగ విశిష్టమైనది.

**దినకరుడు శాంతుడై తోచె**
**దినములింకను కురుచలయ్యే**
**చలిగాలి చురుకుహెచ్చె**
**పొలములన్ రేయి గ్రుడ్డి వెన్నెలలోన**
**కుప్పలన్ నూర్చు కాపులు గొంతులెత్తి**
**పదములన్ పాడదొడగిరి**
**పచ్చపూలు జనుపచేలకు**
**ముత్యాల సరులు గూర్చె**
**మిరప పండ్లు కుంకుమ మెరుపు దాల్చె**
**బంతిపూవుల మొగములల్లంత విప్పి**
**మన గృహంబుల ధాన్య సంపదలు నిల్పి**
**సరసురాలైన సంక్రాంతి పండుగొచ్చె.**

sri sathyasai vachanamrutam

## భగవంతుని అనుగ్రహమే విశిష్టమైనది

ఈ సంక్రాంతి పర్వదినమున రైతులకు తమ గృహములోపల తాను శ్రమించిన ఫలమును పంచలలో నింపుకొని ఆనందిస్తూ ఉంటారు. ఈ మకర రేఖపై ప్రవేశించిన సూర్య ప్రభావము ఉత్తరదిశయందు ప్రయాణమవుతూ ఉంటుంది. ప్రతి మానవుని హృదయమందు షట్చక్రములనే పేరుతో ప్రకాశిస్తున్నవి. ఇందులో ప్రధానమైనవి రెండు. ఒకటి హృదయ చక్రము రెండవది సహస్రార చక్రము. హృదయ చక్రమునకు ఎనిమిది దళములుంటున్నాయి. కనుక దీనికి అష్టదళ స్వరూపమన్నారు. అష్టదళములకు అధిపతి భగవంతుడే కనుక ఈ అష్టదళములు భగవంతుని రాణులు అని బోధించింది భాగవతము. అష్టదళమునకు అధిపతి సూర్యుడే. అతనే సూర్యరూపములో ప్రకాశించి ప్రపంచమునకు సమస్తము చేకూర్చే భగవంతుడు - సూర్యుడే లేక జగత్తే లేదు. సమస్త సృష్టి సూర్యుని నుండే ఆవిర్భవించుచున్నది. సూర్యుడే భగవత్స్వరూపుడు. ఈ అష్టదళములు అష్ట భూభాగములుగా విభజించుతూవచ్చింది. ఇట్టి అష్టదళములను మనము సాదించవలెనన్న భగవదనుగ్రహము అత్యవసరము. ఈ అష్టభాగములు మానవుడు సాధించవలెనన్న దైవానుగ్రహమునకు తగిన కృషి చేయాలి. పూర్వము మహర్షులు యోగులు ఈ అష్టదలములైన హృదయము నాధారము చేసుకొనియే సహస్రారములో ప్రవేశించి సంతోషమును అనుభవిస్తూ వచ్చారు. ఈ సహస్రారము వేయి దళములతో కూడినది. హృదయ కమలము అష్టదళములతో కూడినది. ఈ సహస్రార దళములందు ఒక్కొక్క దళమునందు 16 కళలుంటున్నాయి. దీనిని ఆధారముచేసుకునే భగవంతుడు 16 కళలతో నిండినవాడని భాగవతము ప్రభోధించింది. వేయి దళములు పదహారు కళలతో కూడినప్పుడే 16000 అవుతుంది. 16వేలదళాలు గోపికలని విశ్వసించారు. అష్టదళములు కృష్ణుని రాణులని విశ్వసించారు. గో అనగా వేదమని ఒక అర్థము. రెండవ అర్థము గోవు, మూడవది భూమండలము నాల్గవ అర్థము వాక్కు గో అనే పదమునకు నాలుగు అర్థములు ప్రభోదించింది. వేదము, గోవు, భూమి, వాక్కు. గోపికలు వేదమును ఉచ్చరించినవారు. గోవులను రక్షించినవారు గోపికలు, భూమిని పోషించినవారు గోపికలు. వాక్కుచేత భగవత్స్వరూపము నిరూపించినవారు గోపికలు. కనుకనే శబ్ద బ్రహ్మమయి చరాచరమయి అని వర్ణిస్తూ వచ్చారు గోపికలు. భగవంతునికి క్లీం అని ఒక పేరు, రెండవపేరు కృష్ణాయ,



sri sathyasai vahini

మూడవది గోవిందాయ. నాల్గవది గోపీ జన వల్లభాయ ఐదవది స్వాహా. క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ స్వాహా అని వర్ణిస్తూ వచ్చారు. ఈ ఐదు పదములు విభజించి వారు ఏ అర్థము స్వీకరించారు కొంత విచారించాలి. క్లీం అనగా భూమి, పంచభూతములలో మొదటి భూతము, కృష్ణాయ - రెండవది జలము, గోవిందాయ - అగ్ని, గోపీజనవల్లభాయ - వాయువు, స్వాహా యిది ఆకాశము, భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశ స్వరూపుడే భగవత్స్వరూపమని, భగవంతుడు పంచ భూతముల స్వరూపమని వర్ణిస్తూ వచ్చారు. ఈ పంచభూతములు లేక ప్రపంచము లేదు. సర్వత్రా యీ పంచ భూతములే ఉంటున్నవి. సర్వవ్యాపకమైనవే యీ పంచభూతములు. కనుక భగవంతుడులేని స్థానము లేదు. ప్రతి కణము నందు, ప్రతి అణువు నందు చిద్రూపమైన భగవంతుని స్వరూపాన్ని మనము సాక్షాత్కరింపచేసుకోవాలి అని ప్రభోదించారు గోపికలు. మనము ఏ అణువు నందు చూచినా ఏ కణమునందు చూచినా దైవత్వమే మనకు సాక్షాత్కరిస్తుంది. దీనిని పురస్కరించుకొనియే భగవద్గీత సర్వతరపాణిపాదం తత్సర్వతాక్షిశిరోముఖం..... భగవంతుడు లేని స్థానముగానీ, భగవంతుడు లేని కణము కాని, భగవంతుడు లేని క్షణము గానీ, ఉండుటకు వీలు లేదు. ఈవిధంగా మనం విచారణ చేస్తూ వచ్చినప్పుడు సహస్రార పద్మము శిరస్సు నందుంటున్నది. ఈ తెలివితేటలను మనము సక్రమమైన మార్గములో ప్రవేశపెట్టాలి. ఆనాటి యోగులు ఈ మేధాశక్తిని హృదయం ద్వారా ప్రవేశ పెట్టారు. ఈ నాటి మానవుడు హృదయాన్ని విస్మరించి కేవలం తెలివితేటలు చేతనే జీవిస్తూ వస్తున్నారు. ఈ నాటి విద్యలన్నీ కేవలం మేధాశక్తి పైననే ఆధారపడి ఉంటున్నాయి. ఇలాంటి మేధాశక్తి నిరుపయోగమైనదని నిరూపిస్తూ వచ్చారు.

**సద్గుణంబులు సద్బుద్ధి సత్యనిరతి**
**భక్తి క్రమశిక్ష కర్తవ్యపాలనములు**
**నేర్పునదె విద్య**

**భగవంతుడు శాంతస్వరూపుడు మరియు త్యాగస్వరూపుడు**

ఇవన్నీ కేవలము హృదయము ద్వారానే ఆవిర్భవిస్తూ వచ్చినాయి. ఈ అష్టదళము లు ఏమిటి? మొదటిది ప్రేమ, రెండవది సత్యము, మూడవది సహనము, నాల్గవది శాంతి,

srisathyasaivachanamrutam

ఐదవది త్యాగము, ఆరవది దయ, ఏడవది అందము, ఎనిమిదవదే ఆనందము. ఈ ఆనందమనే దైవస్వరూపము పొందాలనుకుంటే ఈ అష్టదళములందు మనం ప్రవేశించాలి. భగవంతుడు శాంత స్వరూపుడు, భగవంతుడు త్యాగస్వరూపుడు, భగవంతుడు దయా స్వరూపుడు, భగవంతుడు అంద స్వరూపుడు, అతని స్వరూపమే అందము. అందము చేతనే ఆనందము త్యాగమే ప్రధానమైన మూలము. కనుక వేదమునందు 'న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైనే అమృతత్వమానసు' అన్నారు. ఇలాంటి ఆనంద నిమిత్తమై ఆనాటి చకోరపక్షులు ఎన్ని శ్రమలు పడ్డాయో మీరు చక్కగా విచారణ చేసుకోవచ్చు. స్వాతి నిర్మల జల నిమిత్తమై ఈ చకోర పక్షులు అనేక రకములైన దీక్షను పూనుతూ వచ్చాయి. ప్రపంచములో జలమునకు తక్కువ లేదు. ఎక్కడ చూచినా tanks ఉంటున్నాయి. జలమయంగా కనిపిస్తున్నాది. సముద్రము కూడా జలమయమే, ఉప్పునీరు ఆశించలేదు ఆ పక్షులు, ఈ మలిన జలమును ఆశించలేదు ఆ పక్షులు. స్వచ్ఛమైన, నిర్మలమైన జలమును ఆశిస్తుంది ఆచాతకము. కేవలం ఆకాశము నుండ పడే జలమును మాత్రమే గ్రోలి తృప్తి పడుతూ వచ్చాయి. ఒక్క నీలమేఘస్వరూపమైన భగవంతుని దృష్టియందుంచుకొని నీలమేఘము చూచిన తక్షణము భగవంతుడని ప్రవేశించేవి. నీలి రంగులో మేఘములు వచ్చినా అవి కృష్ణుడని భావించేవి. సత్యదృష్టితో భగవంతునిపైనే లక్ష్యము పెట్టుకొని జీవిస్తూ వచ్చాయి. ప్రతి మానవుడు దేనిని చూచినా, దేనిని చేసినా, దేనిని అనుభవించినా, దేనిని విన్నా, అంతా దైవమునే అనుభవించినట్టుగా భావించాలి. నీవు చదివే చదువులు, నీవు ఆడే ఆటలు, పాడే పాటలు, వినే శ్రవణము, సర్వము భగవంతుని శబ్దములుగానే భావించాలి. కనుకనే life is a game play it అన్నారు. ప్రతి జీవియందు దివ్యమై ప్రేమ తత్వము యిమిడి ఉంటున్నది. ఈ ప్రేమ చేత దైవత్వమును ఎంతైనా అనుభవించవచ్చును. ప్రేమ లేని జీవితము మరుభూమి వంటిది. ప్రేమతో కూడిన జీవితమే నిజమైన జీవితము. ఈ ప్రేమచేత మనం సత్యాన్ని సాధించవచ్చును.

**సత్య, ధర్మ,శాంతి, ప్రేమలే భారతీయుని లక్ష్యము.**

సత్యమేకపదం స్వర్గం - సత్యము చేతనే స్వర్గము పొందినారు. మనము సత్యమును ప్రేమచేత సాధించాలి. సత్య,ప్రేమల సమ్మిళితమైన స్వరూపముచేత మనం ధర్మాన్ని అనుసరించాలి. ధర్మము దానమార్గములో ప్రవేశపెట్టాలి. బుద్ధుడు దీనిని ఆధారము చేసుకొని ధర్మం శరణం గచ్ఛామి, బుద్ధం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి

srisathyasaivahini

అన్నాడు. ధర్మమును బుద్ధిలో ప్రవేశపెట్టి బుద్ధిని సంఘములో ప్రవేశపెట్టాలి. దీనిని భారతీయులు త్రికరణ శుద్ధి అన్నారు. హృదయము, వాక్కు, కాయము యీ మూడింటి ఏకత్వమే దివ్యత్వము అన్నారు. The proper study of mankind is man ఇలాంటి దివ్యత్వము ఆనాడు పోషించుకుంటూ వచ్చారు. మొట్టమొదట మన శీలము ప్రధానమైనదన్నారు. శీలము లేక ఎంతధనముండి, ఎంత బలముండి కూడాను ప్రయోజనం లేదు. If character is lost everything is lost. If health is lost something is lost - If wealth is lost nothing is lost. ఆనాటి భారతీయులందరూ పవిత్రమైన శీలముపై దృష్టి పెట్టుకుంటూ వచ్చారు. ఇప్పుడు If wealth is lost eveything is lost, if health is lost something is lost, If character is lost nothing is lost లాగా మారిపోయింది. ఇది యీనాటి విద్యలయొక్క ప్రధాన లక్ష్యము. ప్రాచీనమైన వాటిని reverseగా భావించుకుంటూ వచ్చారు. మన జీవితమునకు గుణమే చాలా ప్రధానము. గుణములేని వానికి ఎన్ని బలములున్నా ప్రయోజనం లేదు. సద్గుణంబులు అదే important, సద్గుణములతో కూడినది మనం ఆశించాలి. గుణములను పోషించడానికి గోపికల తత్వము చాలా ఆధారము. ప్రాచీన కాలము నుంచి వారి గుణములను ఉదాహరణగా చెబుతున్నాను. ఉద్ధవుడు కృష్ణుని దగ్గర నుండి ఒక మెస్సేజ్ తీసుకువచ్చాడు. గోపికలకు బోధించి వారి దుఃఖము నివారణ గావించమని చెప్పాడు. ఉద్ధవుడు వచ్చి గోపికలకు యీ మెస్సేజ్ అందించుటకు ప్రయత్నించాడు. ఎవ్వరూ ఉద్ధవుని చూడలేదు. కారణం ఏమిటి. వారి దృష్టి కృష్ణునిపై తప్ప యింకొకరి పై పోదు. **కన్నులందెప్పుడు కారుణ్య దృష్టియే** ఆ కారుణ్య దృష్టి స్వరూపమును మాత్రమే దృష్టి చూడాలి. అలాంటి దృష్టిని యితరులపై మేము ప్రవేశపెట్టమని గోపికలు చెప్పారు. నా వైపు చూడకపోతే పోదురు, కృష్ణుడు పంపిన మెసేజ్ చదవండి అన్నాడు ఉద్ధవుడు. గోపికలు చెప్పారు. ఈ కాలములో మేము స్కూళ్ళకు వెళ్ళటం కానీ, చదువులు చదవటం మాకు అభ్యాసము లేదు. స్త్రీలు పాఠశాలకు పోయేవారుకాదు ఆనాడు. మాకు చదువులు తెలియదు అన్నారు. అనగా భగవంతుని పొందుటకు చదువు అడ్డుకాదని వారి భావము. నీరజ అను గోపికకు కొంత చదువుతెలుసు ఆమెకు చూపించారు. ఆమె చెప్పింది దీనిని నేను ముట్టను. కారణం ఏమిటి? కృష్ణుని వియోగాగ్నిచేత మా వళ్ళంతా మాడిపోతున్నది. ఆ కృష్ణుని సందేశ కాగితము మేము పట్టుకుంటే కాలిపోవచ్చును. కనుక నేను దానిని ముట్టను అన్నది. ఇంకొక గోపికకు చదువు వచ్చును. అయ్యో! ఉద్ధవా నాకు కూడా చదువవచ్చు. కృష్ణుని వియోగాగ్నిచేత సుందరమైన

sri sathyasai vachanamrutam

అక్షరములు చూస్తే కంటిధారలు కారతాయి. ఆ కంటి ధారల చేత కృష్ణుడు లిఖించిన అక్షరములు చెదిరిపోతాయి. నేను దానిని ముట్టను, చదవను అంది. నీవు ఏవిధంగా భగవంతుని దగ్గరనుండి సందేశము తెచ్చావో మానుంచి కూడా భగవంతునికి ఒక సందేశము పంపుతామన్నారు. ఒక్కొక్క గోపిక ఒకొక్కటి చెబుతూ వచ్చింది. కృష్ణా !

**వృక్షంబువై నీవు వర్థిల్లుచుండిన**
**వల్లికనై నేను అల్లుకొందు**
**పుష్పంబువై నీవు పొలుపొందుచుండిన**
**తుమ్మెదనై నేను తిరుగుచుందు**
**మేరు పర్వత భవ్యమేదిని నీవైన**
**పారెదనేను సెలయేరునై**
**అనంత ఆకాశమేనీవైన**
**చిన్న చుక్కనేనై నీలోన వెలగుచుందు**
**నిండు సముద్రమే నీవైన**
**వాహినియై నీలోన ఐక్యమగుదు**

మాకు ఆవిధమైన వరము ప్రసాదించమని ప్రార్థించినట్లుగా చెప్పమన్నారు. నీవు వృక్షమైతే మేము క్రీపర్స్ గా తయారు కావాలి. నీవే అనంత ఆకాశమువైతే మేము చుక్కలుగా వెలిగిపోవాలి. పర్వతముగా నీవుంటే సెలయేరుగా నేను పారాలి. మీరే పుష్పము వైతే నేను తుమ్మెదగా వచ్చి ప్రవేశించాలి. ఈ విధమైన వరము ప్రసాదించమని కోరారు. అనగా భగవంతుని ఎడబాటు ఏమాత్రము అంగీకరించని గోపికలు భగవంతుని ఏకత్వము పొందే నిమిత్తమై యీ విధమైన పరితాపము పొందుతూ వచ్చారు. ఈ పరితాపములంతా హృదయ కమలమునుండి ప్రారంభమైనవి. ఇవియే అష్టదళములు. ఈ అష్టదళములే భగవంతుని రాణులు. ఈ అష్టదళములను ఆధారముగా చేసుకొనియే సహస్రారము వరకు ప్రయాణము చేయాలి. హృదయమును ఆధారము చేసుకొనక సహస్రార పద్మము ప్రవేశించుటకు వీలుకాదు. ఈ పన్నెండు నెలలలో సూర్యుడు పన్నెండు రాశులలో ప్రవేశిస్తాడు. మకర రేఖపై ప్రవేశించిన సూర్యుడు ఆరు నెలలు ఉత్తరాయణ రూపములో ఉంటాడు. ఈనాడు సూర్యుడు ఉత్తరాయణములో ప్రవేశించిన దినము. ఈ ఉత్తరాయణములో ప్రవేశించిన పవిత్ర దినమునందే ప్రాణము వదలాలని భీష్మాచార్యుడు ప్రతిజ్ఞ పట్టాడు. అంపశయ్యపై పరుండి భీష్ముడు 56 దినములు ఈ ఉత్తరాయణ కాలము కోసమని నిరీక్షిస్తూ వచ్చాడు.



srisathyasaivachanamrutam

యింత పవిత్రమైన దినములో భగవంతునిలో ప్రవేశించే భావములు పెంచుకోవాలి. మన హృదయమును భగవద్భావముగా మార్చుకోవాలి. అష్టదళములు భగవంతుని షోడషకళలతో నిండినవిగా మనం తీసుకోవాలి. ఈ విధమైన భావములను అంతరార్థముగా తీసుకొని ఆనాడు ఆధ్యాత్మిక మార్గములో ప్రవేశించినవారు గోపికలు. ఎవరి సేవ చేసినా భగవత్సేవగా భావించుకుంటూ వచ్చారు. భగవంతుడు ఒక మందిరములో లేడు. భగవంతుడు మసీదులో లేడు, భగవంతుడు చర్చిలో లేడు, ఎక్కడ ఉన్నాడు? మానవుని హృదయమందే ఉంటున్నాడు. అట్టి సర్వవ్యాపకమైన, సర్వ హృదయవాసియైన భగవంతుని మరొక ప్రదేశములోకి పోయి వెతకనక్కరలేదు. కనుక భగవంతుని మందిరము నీ హృదయమే. కానీ దురదృష్టవశాత్తు యీనాడు దేవుడు తిరుపతిలో ఉన్నాడు, దేవుడు రామేశ్వరములో ఉన్నాడు. దేవుడు బదరీలో ఉన్నాడు, ఇక్కడ ఉన్నాడని, అక్కడ ఉన్నాడని ఛార్జీల ఖర్చుపెట్టుకొని పోతున్నారు. భగవంతుడు నీ హృదయవాసే అంటే ఎవరూ విశ్వసించటం లేదు. సత్యమును విశ్వసించటంలేదు. అసత్యము విశ్వసిస్తున్నారు.

**సత్యమే దైవము**

**సత్యం జన విరోధాయ అసత్యం జన రంజకం**
**సురా విక్రేయతేస్థానే దద్యాధికం పీత్వా గృహేగృహే**

నిజముగా సత్యమును ఎవరు విశ్వసించటంలేదు. అసత్యము చాలా అట్రాక్షన్ గా ఉంటుంది. ఆకర్షిస్తుంది. మద్యపానము ఊరికి బయట అమ్ముతున్నప్పటికీ ఊరువదలి అక్కడికిపోయి తాగుతారు. పాలు, పెరుగు యింటింటికి తెచ్చి అమ్మా పాలుకావాలా, పెరుగు కావాలా అంటే మాకు వద్దు పొమ్మంటారు. ఇంటింటికి వచ్చి అడిగినదానిపై ఆశపుట్టదు. ఈనాటి విద్యార్థుల ప్రభావము కూడా ఆరీతిగానే ఉంటున్నది. విదేశ విద్యలంటే ప్రాకులాడి పోతున్నారు. ఎన్ని భారతే తన్న భారత అన్నారు. భారతదేశమున లేని విద్యలు మరొక దేశములో కనిపించటంలేదు. సర్వవిద్యలకు మూలాధారమైనది భారతదేశము. అట్టి భారత దేశమందు ఎట్టి విద్యలైనా మనము అభ్యసించవచ్చు. ముఖ్యముగా జీవితము సార్థకముగావించుకునే విద్యలు అభ్యసించాలి. జీవితము సార్థకముకాని విద్యలు ఎన్ని నేర్చి ప్రయోజనం ఏమిటి?

**ఎన్ని విద్యలు నేర్చి ఏమి ఫలము**

**తన్నొసట వ్రాత తప్పించ ఎవరితరము**
**చెడ్డబుద్ధులు తన తల చేరెనేని**
**ఎండబారును బుద్ధులు బెండుబారు**

మన బుద్ధులు సరియైనవి లేకపోతే ఎన్ని విద్యలు నేర్చి ఏమిఫలము? మొట్టమొదట ఆత్మవిద్యను మనం నేర్చాలి. అదియే విశ్వాసం - సెల్ఫ్ కాన్ఫిడెన్స్ చాలా అవసరం. ఆత్మవిశ్వాసములేని వాడు ధన నిమిత్తమై ప్రవేశిస్తాడు. అందువల్లే విదేశములకు పోయిన వారిని విదేశీయులు ప్రశ్నిస్తూ ఉంటారు. అయ్యా! నీవు భారతదేశమును వదలి ఎందుకీ దేశము వచ్చావు. ఉద్యోగము కోసం కాదు, ధనం కోసం వచ్చావు, ధనం సంపాయించుటకు పాటుపడు. అంతేగాని మాట్లాడవద్దు అని చులకన చేసి నోరు మూయిస్తారు. ఈవిధమైన అధోగతికి దిగజారిపోతున్నాయి ఈనాటి విద్యలన్నీ. విదేశములో పదివేల రూపాయలు సంపాయించినప్పటికిని మన భారతదేశములో పదిరూపాయలు సంపాయించినట్లు. కొంచెమైన చాలు మంచి భూమి.

**పంట పండని భూమి పది ఎకరములేల**
**కొంచమైన చాలు మంచి భూమి**
**గంగిగోవుపాలు గరిటడైనను చాలు**
**కడువడైన నేమి ఖరము పాలు**

hundreds of Donkey Milk మనకెందుకు? పవిత్రమైన క్వాలిటీ మనం పెంచుకుంటూ రావాలి. ఎందుకీ క్వాంటిటీ, చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు విదేశాలకు పోయి సంపాయించాలి, సంపాయించాలి అనుకుంటారు. ఏమిటీ సంపాదన. భారత దేశములో సంపాదించే గుణపోషణ విదేశములలో ఏమాత్రమురాదు. మానవునకు గుణము ప్రధానము. భారతదేశమే వారిని గుణములో ప్రవేశపెడుతుంది. దివ్యమైన, భవ్యమైన, నవ్యమైన ప్రవర్తన ఒక్క భారతదేశమందు మాత్రమే ప్రవేశించింది. పిచ్చి వాంఛలను పెట్టుకొని పరుగెత్తి పోతున్నారు. ఎండమావులను చూచి పరుగెత్తుతున్నారు గాని ఆ ఎండమావులు దాహాన్ని తీర్చవు. ఆనాటి గోపికలు భగవంతుని భావాన్ని భాగవతస్వరూపములో జగత్తు కందిస్తూ వచ్చారు. దీన్నే నారదుడు బోధిస్తూ వచ్చాడు.

srisathyasaivachanamrutam

నారదుడు అనగా వారికి, వీరికి జగడాలు పెట్టించేవాడు, తంటాలమారి అనుకుంటున్నారు, కాదు కాదు. నరునకు నారాయణుని చూపించిన వాడు నారదుడు. నర, నారద, నారాయణ, ఈ మూడించి ఏకత్వము ప్రభోధించిన వాడు నారదుడు. మహాజ్ఞాని నారదుడు. నరుడే నారాయణుడనే ప్రభోద చేసినవాడు నారదుడు. ఏకత్వమును దివ్యత్వముగా మార్చినవాడు నారదుడు. అనేకత్వములోని ఏకత్వమును నిరూపించినవాడు నారదుడు. ఇలాంటి పవిత్రమైన జ్ఞానము యీనాటి మానవుడు అర్థము చేసుకోలేకపోతున్నాడు. ఈనాడు ఏకత్వమును అనేకత్వంగా విభజించే మేధావులు అనేకంగా ఉన్నారు. కానీ అనేకత్వమును ఏకత్వంగా చేసే గుణవంతులు చాల తక్కువ. అనేకత్వమును మనం ఏకత్వంగా తీసుకోవాలి. దీన్ని అనేక పర్యాయములు పిల్లలకు చెప్పాను. ఇది చెయ్యి, ఇది కాలు, ఇది తల, ఇది పొట్ట, ఇది ప్రత్యేకించి అంగములు, యిన్ని అంగములు చేరినదే యీ దేహము. ఈ దేహము సమాజములో ఒక భాగము. సమాజము దేనికోసం వచ్చింది? సమాజము ఏకత్వము కోసం వచ్చింది. ఇదంతా ప్రకృతి యొక్క ఆధారము. ప్రకృతి భగవంతుని అంగము. ప్రకృతి యొక్క అంగము దేహము. దేహము అంగములు కాలు, చెయ్యి యివన్నీ కనుక ఈ అంగములతో దేవునికి సన్నిహితసంబంధ బాంధవ్యంబు చేర్చాలి. ఈ దేహమే లేక ప్రకృతే లేదు. కనుకనే ధర్మాన్ని ఆచరించాలి. ధర్మమనగా ఏమిటి? మనస్సు, వాక్కు, కాయము యొక్క ఏకత్వమే ధర్మము. ఈ ఏకత్వము యొక్క దివ్యత్వమును అనుభవించినవాడే నిజమైన సాక్షాత్కారము పొందినవాడు. సాక్షాత్ ఆకారమే సాక్షాత్కారము. భగవంతునికి ప్రత్యేకమైన రూపమున్నదనా? లేదు. సర్వ రూపములు తనవే, సర్వ నామములు తనవే, కనుక భగవంతునికి ప్రత్యేక రూపములేదు. అందువలనే

**నిర్గుణం నిరంజనం సనాతనం నికేతనం**
**నిత్య శుద్ధ బుద్ధ ముక్త నిర్మల స్వరూపిణం** అన్నారు.

అన్ని రూపములు భగవంతునివే. అన్ని స్థానములు భగవంతునివే. అన్ని నామములు భగవంతునివే. ఆభావాన్ని మనం హృదయంలో చిత్రించుకున్నప్పుడు సర్వము ఏకత్వముగా రూపొందుతుంది.

sri sathyasaivachanamrutam

## నిర్మలహృదయమే హిమాచలము

సూర్యుడు ప్రతినెల ఒక్కొక్క రేఖపై ప్రవేశిస్తూ ఉంటాడు. ఆరునెలలు దక్షిణ మార్గములో ప్రవేశిస్తాడు. ఈనాడు సూర్యుడు ఉత్తర మార్గములో ప్రవేశిస్తాడు. ఉత్తర మార్గమనగా ఉత్తమమైన స్థానము, ఉత్తరదిశ అనగా హిమాలయ పర్వతము. ఈశ్వరుని స్థానము హిమాలయము లేదా హిమాచలము. హిమమనగా ఏమిటి? హిమ మనగా ఐస్. పవిత్రము శుద్ధము, చల్లగా ఉంటుంది. అచలం అనగా స్థిరము నిర్మలమైన అచలమైన, పరిశుద్ధమైన భావమే నీ హృదయము. ప్రశాంత హృదయము, నిర్మల హృదయము, అచలమైన హృదయమే హిమాచలము. హిమాచలమునకు మనకు ప్రయాణమై పోనక్కరలేదు. మనబుద్ధిని హృదయమువైపు మరల్చాలి. అదే హిమాచల ప్రయాణము. అక్కడనే ఈశ్వరుడున్నాడు. హృదయవాసి ఈశ్వరుడు. **'ఈశ్వర సర్వభూతానాం'.** అలాంటి హృదయమందుండిన ఈశ్వరత్వము ఈనాడు విస్మరించి, ఎక్కడో బయట ప్రదేశములో ప్రవేశించి, అచలమైన విగ్రహాలను ప్రతిష్టించుకొని దానిపైన ఆశలు పెంచుకుంటున్నారు. అచలములో చలము ఉంటున్నది. చలములో అచలము ఉంటున్నది. దేహము జాగ్రదవస్తలో సంచరిస్తున్నది. నీలోని ప్రాణశక్తి సర్వత్రా ఉంటున్నాది. కానీ నిద్రావస్తలో దేహము ఒక బెడ్ పై పడి ఉంటుంది. యీ మనస్సు సర్వత్రా సంచరిస్తూ ఉంటుంది. అచలంలో చలం ఉంటున్నది. చలించని దేహములో చలించే మనస్సుంటున్నాది. అచలములోని చలము, చలములోని అచలము అన్నారు. దీనిని పురస్కరించుకొనియే భగవద్గీత యందు **క్షేత్రజ్ఞం చాపిమాం విద్ధి** అనగా క్షేత్రము నేనే, క్షేత్రజ్ఞుడు నేనే. దేహము భగవంతుడే, దేహి భగవంతుడే. దేహమును మనం అలక్ష్యము చేయకూడదు. దేహమును సార్థకము గావించుకునే పనులలో ప్రవేశపెట్టాలి. పవిత్రమైన కర్మలు ఆచరించాలి. దైవమునకు ప్రీతికరమైన పనులు చేయాలి. సమాజమునకు ఏమాత్రము చెడ్డపేరు తెచ్చే పనులు చేయకూడదు. నీవు సమాజములో ఒక మెంబరు. కాబట్టి మెంబర్సు సరిగాఉంటే సొసైటీపేరు చెడిపోకుండా ఉంటుంది. సొసైటీ మంచిది కావాలంటే వ్యక్తి మంచి

sri sathyasai vachanamrutam

వాడుకావాలి. కనుక సొసైటీ వ్యక్తిపై ఆధారపడింది. సమాజములోని ఒక వ్యక్తి సరైనవాడుగా రూపొందినప్పుడే సమాజమంతా మంచిదిగా ఉంటుంది. సొసైటీ మార్చాలంటే సొసైటీలోకి పోయి ఊరికే ఉపన్యాసాలిస్తే ప్రయోజనం లేదు. మొట్టమొదట మీవు మారు. వ్యక్తిమారినప్పుడే సమాజం మారుతుంది. మనిషి మంచివాడైనప్పుడే సమాజం మంచిదైపోతుంది. నీవు మంచి కాకుండా సొసైటీని మంచి చేయాలంటే ఏనాటికి సాధ్యం కాదు. మొట్టమొదట నీవు మంచి వాడవుగా తయారుగా, నీ హృదయమును పవిత్రముగా మార్చుకో, సొసైటీని పవిత్రముగా మార్చగలవు. అప్పుడే యోగ్యత నీకు వస్తుంది. అందుకే దాస్యమేకపదం ధర్మం. ధర్మము అనేది ఒక యోగ్యతగా ఉండాలి, అప్పుడే ధర్మము సాధించుటకు అధికారము లభిస్తుంది. హరిశ్చంద్రుడు దానము చేస్తూ వచ్చాడు. అతనికి యోగ్యత ఉంటున్నాది. రాజ్యము త్యాగము చేశాడు. కట్టకడపటికి తన భార్యా బిడ్డలను కూడా త్యాగం చేశాడు. కాటికాపరిగా నిల్చాడు. కన్న కష్టములనుభవించాడు. కానీ చలించలేదు. ధర్మానికి అడ్డు తగలని వ్యక్తిగా నీవు రూపొందాలి. పలికి బొంకుట కంటె పాపమున్నే చెప్పి తప్పించుకోటం ధర్మము కాదన్నాడు. అంతకంటే పెద్ద పాపము లేదన్నాడు. ఈ దీక్షతో ఉండటమే నిజమైన యోగ్యత. ఆ యోగ్యత తాను సంపాయించుకోవటంచేత సత్యహరిశ్చంద్రుడని శాశ్వతమైన కీర్తి సంపాయించాడు. తాత్కాలికంగా మాట యిచ్చి తప్పించుకోకూడదు. ఇచ్చిన మాట జీవిత పర్యంతము కొనసాగించుతూ పోవాలి. తాను తరించి యితరులను తరింపచేయాలి. తానూ తరించాలి. అప్పుడే నిజమైన జీవిత లక్ష్యం సాధించిన వాడవౌతావు.

**దైవగుణమే త్యాగము**

విద్యార్థులారా మీరు అనేక ఆటలలో పాల్గొన్నారు. కానీ ఈ ఆటలకు ఫలితమేమిటని విచారించండి. ఒక ప్రైజ్ యిస్తున్నారు. ఏ ప్రైయిజ్ ముఖ్యము వారు, వీరు యిచ్చే ప్రయిజ్ ముఖ్యము కాదు. Self satisfaction అది Prize. ఆత్మ సంతృప్తియే నిజమైన బహుమతి. నేను కర్తవ్యము చక్కగా నిర్వర్తించాను. నా duty నేను చేశాను. Duty is God - Work is worship అని మీరు భావించాలి.

నన్ను మీ వార్డెన్సు వచ్చి ఈనాడు బహుమతులు యివ్వాలి అన్నారు. ఈ బహు'మతు'లు యివ్వటానికి మనస్సు అంగీకరించలేదు. ఒక్క మతి ఉన్న మానవుడే యిన్ని



srisathyasaivahini.org

అవస్తలకు గురౌతున్నాడు. బహు'మతు'లిస్తే వాడు ఏగతి పడతాడో. ఒక్క మంకీగా ఉన్నప్పుడు యింత అల్లరి జరుగుతున్నది జీవితములో. అందులో "బ్రహ్మాచారి శతమర్కటః " అన్నారు. నూరు కోతుల బుద్ధి వానిది. అలాంటి బహు'మతుల'ను యివ్వటానికి నాకు ఇష్టము లేదు. మీరు ఏవిధమైన బహుమతి పొందాలి? "యు ఆర్ గాడ్, యు ఆర్ గాడ్", ఈ పిల్లవాడు దైవీభావము గల మంచి పిల్లవాడు అనే పేరు నానుండి రావాలి. సాధారణంగా బహుమతులందుకున్నవారికి మాత్రమే నమస్కారం చిక్కుతుంది. నిన్నటి దినం అందరికీ నమస్కారం యిచ్చాను. **'త్యాగేనైకే అమృతత్వ మానశుః'** త్యాగము వలననే మీకు యింత అవకాశం చిక్కింది. మొట్ట మొదట Self satisfaction, ఆ satisfactionకి ముందుగా ఏమి చేయాలి. self confidence. ఆ బలము మీరు ప్రవేశపెట్టాలి. మనం బిల్డింగులు కట్టాం. పునాదిలేకపోతే ఎట్లా నిలుస్తుంది? Self confidence ఒక foundation - Self satisfaction - Wall, Self sacrifice - Roof, Self Realisation - Life, పునాది, గోడ, రూఫ్ మూడు ఉండినప్పుడే నివసించుటకు ఆధారము ఉంటుంది. కనుక మీరు Self confidence పెంచుకోండి. Self satisfactionతో ఉండండి. క్రమక్రమేణా Self sacrifice మీలో ప్రవేశిస్తుంది. ఆ Self sacrifice, Self Realisation కు మూలాధారమై పోతుంది.

విద్యార్థులారా! మీరు క్రమక్రమేణా ఈ పవిత్రమైన భావాలు హృదయములో నింపుకొని యీ ప్రపంచములో మీరు ప్రవేశించి ప్రతి వీధి వీధి, ప్రతి వాడ వాడ కూడాను ఆధ్యాత్మిక తత్వము చాటుతూ పోవాలి. ఈనాడు ప్రపంచము చాలా అల్లకల్లోలముగా ఉంటున్నది. ఎక్కడ చూచినా అశాంతియే. ఎక్కడ చూచినా భయమే. కానీ ఈ భయమును, అశాంతిని మనం దూరం చేయాలంటే దైవ భక్తిని చాటుతూ పోవాలి. ఈనాడు ప్రపంచంలో ధార్మికం, ఆధ్యాత్మికం ఏమాత్రం లేకుండా ఉంటున్నది. ప్రాపంచికంగా, భౌతికంగా వారు ప్రాకులాడుతున్నారు. పేరు ప్రతిష్ఠల కోసం ప్రాకులాడుతున్నారు. ధనము కోసమే ప్రాకులాడుతున్నారు. ఇది మంచిది కాదు. "మనీ కమ్స్ అండ్ గోస్, మొరాలిటీ కమ్స్ అండ్ గ్రోస్", మొరాలిటీని పెంచుకుంటూ రావాలి. మీరు ఉద్యోగాలు చేయండి. మీ పనులలో ప్రవేశించండి. అది చేస్తూ సమాజములో గ్రామ గ్రామాలలో సేవ చేస్తూ పోవాలి. ఎవరికో ఇతరులకు సేవ చేస్తున్నామని భావించకూడదు. ఆ రూపములో నున్న భగవంతుని

sri sathyasai vachanamrutam

సేవచేస్తున్నానని భావించాలి. ఎవరికి సేవ చేసినా భగవంతునికే సేవ చేస్తున్నామని భావించాలి. పరులు పరులు కాదు పరమాత్మయగునయా! పరులనే భావము నీలోనుంచి పోవాలి. వీడు కూడా పరమాత్ముడే అనే భావము రావాలి. దైవత్వము లేని జీవత్వము ఎక్కడా కానరాదు.

ఏ నమ్మకమూలేనివాడు కొన్ని కష్టసమయముల లోపల మై గాడ్ అంటాడు. చిన్నకథ. ఒకానొక సమయంలో నెహ్రూ మధురమీనాక్షి టెంపుల్‌కి వెళ్లాడు. అక్కడ పెద్దవిలువైన పచ్చను మీనాక్షి మెడలో వేశారు. దీని వెల ఎంత ఉంటుందని అడిగాడు. పచ్చవిలువను చూశాడు నెహ్రూ. రూపము ధరించిన మీనాక్షిని చూచారు భక్తులంతా. భక్తులు దివ్యత్వము చూచారు. యితను లౌకికంగా చూచాడు. ఇది చాలా లక్షలవుతుంది అన్నారు. "ఓ మైగాడ్" అన్నాడు ఆయన. గాడ్ అనేది ఎక్కడనుండి వచ్చింది. ఆయనకు తనయందు కూడా గాడ్ ఉంటేనే కదా వచ్చేది. ఆశ్చర్యంలో కూడా గాడ్ ఉంది. ఏదైనా పడేటప్పటికి ఓ మైగాడ్ అంటాము. ఈ విధంగా తెలియకుండానే దివ్యత్వము మానవునిలో ఆవిర్భవిస్తుంది. ప్రతి మానవుని యందు దివ్యత్వము ఉంటున్నది. అంత్య సమయములో యివన్ని ఆవిర్భవిస్తుంటాయి. బయట ప్రతి ఒక్కటి మానవుని యొక్క ప్రతిబింబములే.

**క్రోధమే పెనుభూతం**

ఒక చిన్న ఉదాహరణ పాండవులు పన్నెండు సంవత్సరములు అరణ్యవాసం చేస్తున్నపుడు ఒకనాడు కృష్ణుడు వారిని విచారించేనిమిత్తమై అరణ్యమునకు వెళ్ళాడు. ఒకరాత్రి అక్కడ ఉన్నాడు. రాత్రి పూట ఒక్కొక్క గంట ఒక్కొక్కరు పహారా చేస్తున్నారు. ధర్మరాజు కొంతసేపు, భీముడు కొంతసేపు అర్జునుడు కొంతసేపు ఈవిధంగా పహారా చేస్తున్నారు. సెక్యూరిటీ నిమిత్తమై యీవిధంగా వారు సంచరిస్తున్నారు. అప్పుడు కృష్ణుడు అడిగాడు "ధర్మజా నాకు యీ సేవ యిస్తావా" అని, యీ రాత్రి నేను ఒక గంట చేస్తానన్నాడు. ఆ చేయండి స్వామీ చేయండి లోక సంరక్షకుడవు, పాండవ సంరక్షకుడవు కూడా నీవే అన్నాడు ధర్మరాజు. ఒక్కొక్కరు చేస్తున్నప్పుడు ఒక భూతము పెరిగిపెరిగి పెద్దదవుతూ వస్తున్నట్లు పాండవులకు అనిపించింది. దీనితో యుద్ధము చేయటానికి వీరుప్రయత్నము చేసి ఏమీ చేయలేకపోయారు పాండవులు. కృష్ణుడు వెళ్లే సమయములో ధర్మరాజు చెప్పాడు "స్వామీ! ఈ అడవిలో పెను భూతము ఒకటి ఉంటున్నాది. యిది పెద్ద రాక్షసి మిమ్మల్ని బాధపెడుతుందేమో కనుక మీరువద్దు!" అన్నాడు. "ధర్మజా నేను దైవము

sri sathyasai vachanamrutam

అనే సత్యము నీవు గుర్తించిఉంటే యీ పెనుభూతము నన్నేమీ చేయగలదు? నీకు ఈసందేహం ఎందుకు కలిగింది? ఇది నీ బలహీనత. నేను తప్పక చేస్తాను" అన్నాడు కృష్ణుడు . పోయాడు రాత్రి రెండు గంటలనుండి మూడు గంటల వరకు డ్యూటీ చేశాడు. మూడు గంటలకు అర్జునుడు తన డ్యూటీలో ప్రవేశించాడు. రాతిపై కూర్చుని ఉన్న కృష్ణుడు నవ్వుతూ అన్నాడు. ఎక్కడా దయ్యము లేదు, భూతములేదు. అర్జునుడు అడిగాడు "కృష్ణా ! ఈ దెయ్యమును మీరు సంహరించారా!" కృష్ణుడు చెప్పాడు **"నేను సంహరించనక్కరలేదు. అది దయ్యము కాదు, భూతము కాదు, పిశాచి కాదు. మీ రిఫ్లెక్షన్, రియాక్షన్, రీసౌండ్. మీ క్రోధమే యీ దెయ్యరూపములో కనిపిస్తున్నది. మీ భయము, శత్రుత్వము యీ విధమైన రూపాన్ని ధరిస్తున్నది. దానిని సంహరించాలని మీ క్రోధము అధికమైనపుడు దాని స్వరూపము కూడా అధికమైపోతూ వస్తున్నది. నాకు వాటిపై ద్వేషములేదు. దానిపై క్రోధములేదు. అది నా అంశమే అనే భావముతో నేను ఆనందిస్తూన్నాను, అందుకే అది నాయందు అభివృద్ధి కాలేదు. మీ ద్వేషమే మీకు పెద్ద దెయ్యముగా కనిపిస్తున్నది. మీ క్రోధమే మీ ఎదుట పెద్ద శతృవుగా కనిపిస్తున్నది. మనకు శతృవులెవ్వరూ లేరు. ద్వేషులు లేరు. మన గుణములే మనకు శతృవులు మనగుణములే మన ద్వేషులు.** Reflection of the Inner being **మనలోని భావములే పైకి ప్రతిభింబిస్తుంటాయి. ద్వేషము లేకుండా ప్రేమను అభివృద్ధిగావించుకొంటే మన ముందు ప్రేమ స్వరూపమే వస్తుంది".** విద్యార్థులు ఎవరిపైనా ద్వేషములు గానీ, అసూయలు గాని, క్రోధము గానీ పెంచుకోకూడదు. అదంతా నీకే నష్టము.

**శాంతికి మూలము ఆనందము**

> **తన కోపమే తన శత్రువు తన సంతోషమే స్వర్గము**
>
> **తన దుఃఖమే నరకము** అన్నారు.

నీవు ఎప్పుడూ ఆనందముగా ఉంటుండు. ఎప్పుడు ఆనందమునే అనుభవిస్తావు. నీవు శాంతి స్వరూపుడుగా ఉంటుండు శాంతినే అనుభవిస్తావు. ఎవరిపైన అయిన ద్వేషము సాదించాలని అనుకున్నప్పుడు మనలో ద్వేషం పెరుగుతూ వస్తుంది. ఎవరిపైనో కాదు ద్వేషం పెంచుతుండేది నీలోపల ద్వేషాన్ని నీవు పెంచుకుంటున్నావు. ఈ సత్యము కృష్ణుడు పాండవులకు బోధిస్తూ వచ్చాడు. అప్పటినుండి పాండవులు ద్వేషమును సంహరించుకున్నారు. ఆ ద్వేషము సంహరించుకోవటంచేత విజయము సాధిస్తూ వచ్చారు.

sri sathyasai vachanamrutam

ఎక్కడ ధర్మము ఉంటుందో అక్కడ జయము. ఎక్కడ కృష్ణుడు, ధర్మము రెండూ చేరి ఉంటాయో అక్కడే విజయము. కనుక భగవద్గీతలో కట్టకడపటి శ్లోకము.

**యత్ర యోగీశ్వరః కృష్ణః యత్ర పార్థోధనుర్ధరః**

ఎక్కడ కృష్ణుడు, అర్జునుడు ఉంటారో అక్కడ దృఢమైన విశ్వాసము, ప్రేమ సర్వము విజయాన్ని సాధిస్తుంది. అన్నింటికీ మొట్టమొదట నీ ధర్మము నీవు సాధించాలి. భగవద్గీతలో 700 శ్లోకాలుంటున్నాయి. మొట్టమొదటి శ్లోకం ఏమిటి?

**ధర్మక్షేత్రే కురుక్షేత్రే....**

మొట్టమొదటి శ్లోకములో **ధర్మ** అనునది మొట్టమొదటి పదము. కట్టకడపటి శ్లోకములో కట్టకడపటి పదము **మమ**. మమ, ధర్మ యీ రెండింటి చేరిక భగవద్గీత. **మమధర్మ**. నీధర్మము నీవు ఆచరించు, అదే భగవద్గీత సారము. యీ మొదటి పదము, కడపటి పదము ఏకత్వమే భగవద్గీత స్వరూపము. ఏడు నూర్ల శ్లోకాలు నీవు కంఠస్థము చేయనక్కరలేదు. నీవు యీ రెండింటిని అనుసరిస్తూరా నీవు గృహస్థుగా గృహస్థధర్మాన్ని అనుసరించు. బ్రహ్మచారిగా బ్రహ్మచర్యము ననుసరించు. నీవు వానప్రస్థుడుగా వానప్రస్థము ననుసరించు. ఏవరెవరి ధర్మము వారు అనుసరిస్తూ పోతూ ఉంటే అంతకంటే గొప్పది మరొకటి లేదు. హృదయ ధర్మము అందరికీ సమానమైనది. హృదయములో ప్రేమ నింపుకొని ఎప్పుడూ వెలితిలేకుండా చూచుకోవాలి. ప్రేమతో మీ హృదయము నింపుకున్నప్పుడు ఎంతైనా సాధించవచ్చును, కనుక.

**Start the day with love**
**Fill the day with love**
**Spend the day with love**
**End the day with love**
**This is the way to God.**

ఈవిధంగా మనం జీవితాన్ని గడుపుతూ రావాలి. మీ institute కు ఒక్కొక్క silver cup ఇస్తున్నాను. ఒక్కొక్క campus ఒక్కొక్క silvercup ను యిస్తున్నాను. దీనిని మీరు హృదయ కప్‌గా భావించుకొని, యిదే ప్రైజుగా విశ్వసించుకొని ఆనందించండి. ఇది institute కు ఇచ్చినామని అనుకోకూడదు. సంస్థకు యిచ్చినామని అనుకోకూడదు. నాకే యిచ్చారని ఎవరికి వారే మీదిగా భావించుకోవాలి. ప్రతివానికి హక్కు ఉంటున్నాది. కనుక fundamen-

sri sathyasai vachanamrutam

tal love పెంచుకుంటూ రావాలి. Individual love కాదు. ఇది చాలా సంకుచితమైనది. Fundmental love అభివృద్ధి కావాలి లోకములో. నీవు, నేను, వారు అందరూ చేరి ఒక్కటే అనే ఏకత్వము రావాలి. ఈనాడు ప్రపంచమంతా భిన్నత్వములో చేరిపోయి అనేకత్వంగా విభజించుకొని అశాంతికి గురైపోతున్నది. విద్యార్థులంతా యీ ప్రపంచములో ప్రవేశించి అనేకత్వమును ఏకత్వముగా మార్చుటకు ప్రయత్నించాలి. అదియే మీరు సాధించవలసినది. అదియే మీరు నాకు యివ్వవలసిన ప్రైజ్. ఎందుకంటే మీరందరు నా ప్రాపర్టీ, కాబట్టి నన్ను మీరు పంచుకోండి. నేను మిమ్మల్ని పంచుకుంటాను. అదే నిజమైన భక్తికి మార్గము. భక్తి అని పూజలు, వ్రతములు, భజనలు చేస్తుంటే చాలదు. "దైవము నావాడు" అనే ఆ హక్కును మీరు సాధిస్తూ రావాలి. నన్ను మీ వాడుగా భావించుకోండి. సహజముగా మీరు నావారుగా వచ్చేస్తారు. దైవము నావాడు అనుకున్నప్పుడు reflection, reaction, resound ప్రకారం దైవము నీ వాడుగా, నీవు దైవము వాడుగా వస్తావు. మొన్న క్రికెట్ ఆడే సమయములో ఒక గొప్ప పేరు కల్గిన క్రికెట్ ఆటగాడు చెప్పాడు. నేను నా పని అని ఏమీ పనిచేయటంలేదు. ఏమి పనిచేసినా నా స్వామి పని అనుకొని చేస్తున్నాను. నేను స్వామి పని చేస్తుండటంవల్ల నాపని స్వామి చేస్తాడు. నా వర్క్ నేనేమీ చేసుకొలేదు. యిక్కడకు వచ్చిన తరువాత టెలిగ్రామ్ వచ్చింది నీపని విజయమైపోయిందని. అప్పుడు చెప్పాడు నాతో "స్వామీ! నేను స్వామిపని చేశాను స్వామి నా పని చేశాడు" అన్నాడు. స్వామి పనులన్నీ మీరు చేయండి. మీ పనులన్నీ నేను చేస్తుంటాను. ప్రతి పని దైవపనిగా భావించాలి. ప్రతి కర్మ దైవకర్మగా విశ్వసించాలి. మన action అంతా లోపలనున్న ప్రాణతత్వంలోనే వస్తున్నాది. Reaction, resound and reflection. అన్నీ ఒక్క దైవము నుండి ఆవిర్భవించినవి. అదే డివైన్ వైబ్రేషన్. ఆ డివైన్ వైబ్రేషన్ మీ జీవితమునకు తగిన ఆధారము.

## గ్రామసేవయే సాయిసేవ

విద్యార్థులారా!

మీరు విద్యను పూర్తి చేసుకున్న తరువాత మీరు మీ స్వస్థానములకు వెళ్ళినతరువాత ఆ పరిసర గ్రామములలో మీరు ప్రవేశించి గ్రామసేవ చేయటానికి ప్రయత్నించాలి.

sri sathyasai vachanamrutam

ఎందుకంటే మీరు చదివే చదువులు, విన్న విషయములు స్వామి బోధలు ఆచరణలో పెట్టుటకు మీరు ప్రయత్నించాలి. మీరు పల్లెలకు వెళ్లి దైవత్వము వారికి ప్రబోధలు చేసి, దానిని తగిన ఆచరణలో మీరు అందిస్తూరావాలి. మీరు ఆచరించి వారికి బోధించాలి. అది నిజమైన సేవ. పల్లె సేవయే పరమాత్ముని సేవ. ప్రతి పల్లెలో ప్రవేశించి, ఆధారము లేనివారికి సహాయము చేయాలి. గ్రామ సేవయే రామసేవగా భావించుకోండి. రాముడు, గ్రామము వేరు వేరు కాదు. రాముడు వ్యక్తి స్వరూపము. వ్యక్తి స్వరూపము కంటే సమిష్టి స్వరూపము మీరు ఆరాధన చేయండి. ఎంత గొప్పగానో ఉంటుంది. ఒక్క రాముని పూజించటంకంటే యిన్ని రామస్వరూపాలను పూజిస్తున్నామంటే ఎంత ఆనందము వస్తుంది? విద్యార్థులకు చక్కని ఉపాయము చెప్పాలి. అఖండ స్వరూపుడు భగవంతుడు. అనంత స్వరూపుడు భగవంతుడు, ఇలాంటి అనంత స్వరూపమైన భగవంతుని యింత సంకుచితమైన స్వరూపముగా విశ్వసించుకొని ఆరాధన చేస్తే అది భగవంతునికి కళంకము చేసినట్టవుతుంది. మూడించిల ఫ్రేములో భగవంతుని పెట్టుకొని పూజిస్తున్నామంటే ఎంత సంకుచితము చెప్పండి. భగవంతుడు అనంత స్వరూపుడు ఈ విశ్వమంతా అతని స్వరూపమే. ఆవిధంగా భావించినప్పుడు నిజమైన భక్తుడౌతావు. ఇంత అనంత స్వరూపుణ్ణి యింత చిన్నగా జేబులో పెట్టుకొంటే ప్రయోజనం ఏమిటి? అది కాదు ముఖ్యము. అనంత స్వరూపుని అనంత రూపములోనే పూజ చేయాలి. ఎవరు కనిపించినా నమస్కారం చేయి, లేక ఓం అను రాం అను. నమస్కారం కూడా అహంకార పూర్వకముగా చేయకండి. ఇది ఒక అహం కారమే. ఆహంకారాన్ని మనం చంపుకోవాలి. రాం, ఓం అని చెప్పండి. ఫోనులో మాట్లాడుతుంటారు. హలో అంటారు, ఇంకొంతమంది ఐ లవ్ అని అంటారు, ఇలాంటి పిచ్చిపిచ్చి పదాలు మీరు ప్రవేశపెట్టకూడదు. భగవన్నామము ఉచ్చరిస్తూరండి. ఎవరైనా ఏమైనా అనుకోనీ, వారు అనుకున్నంత మాత్రమన వచ్చిన నష్టము ఏమిటి? నీ దానికి నీవు నష్టము చేసుకోకుండా చూచుకోవాలి. నీ self confidence నీవు develop చేసుకో. అదే నీకు నిజమైన భద్రత. అదే యోగ్యత. చాలా మంది హైదరాబాద్, వైజాగ్ నుండి యువకులు వచ్చారు. వారు ఒక్కొక్క గ్రామము సేవచేసుకుంటూ వస్తున్నారు. వారు కూడా అహంకారము చంపుకొని వినయ విధేయతలతో గ్రామములో ప్రవేశించాలి. గ్రామసేవ కోసం వచ్చామని చెప్పకూడదు. It is my duty. My village అని, నీ దానిగా భావించి సేవ

చేయాలి. మీరు ప్యాసైన తక్షణమే ఉద్యోగాల కోసమే, పరదేశములు వెళ్లటానికి application పెట్టుకోకండి. ఇండియాలో పుట్టినారు, పెరిగినారు. ఇండియాలో చదివినారు. ఇండియా భూమి తిండి తిన్నారు. ఇండియా భూమి గాలి పీల్చినారు. మాతృదేశానికి తగిన సేవ నీవు చేయాలి. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి- నీ మాతృదేశ సేవ చేయాలి. Mother land నీరు త్రాగినావు. Step mother land కి పోయి సేవ చేస్తున్నావు. Slave అయినట్లు. నీవు master. Master the mind be a mastermind. మీరు master గా తయారు కావాలి.

**(తేదీ 14-01-1998 న కుల్వంత్ హాల్‌లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam